హనుమకొండ బస్టాండ్ రోడ్డు బంద్

- గుంతలు పూడ్చేందుకు మళ్లీ మరమ్మతు
- ఎలాంటి సమాచారం లేకుండా మూసివేత
- ఇబ్బంది పడిన ప్రయాణికులు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 4 : హనుమకొండ బస్టాండ్ రోడ్డు బంద్ చేశారు. నిత్యం వేలాది బస్సుల రాకపోకలు జరిపే బస్టాండ్ రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. గతనెల గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతు చేసేందుకు ముందస్తు సమాచారంతో రెండు రోజులు రోడ్డుపై రాకపోకలను నిలిపివేసి గుంతలను పూడ్చారు. అలాగే, పూడ్చిన గుంతలను స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇన్‌స్టాలో నాడు-నేడు ఫొటోలు పెట్టి పబ్లిసిటీ చేసుకున్నారు. కానీ, మూడురోజులకే మళ్లీ రోడ్డు గుంతలుపడి అధ్వానంగా మారింది. రోడ్డు మరమ్మతు పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యతలోపం, పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంపై ప్రజలు, ప్రయాణికులు మండిపడ్డారు. మూడురోజుల ముచ్చటగానే రోడ్డు మరమ్మతు పనులను మమ అనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మళ్లీ గుంతలు పడిన రోడ్డులో ఆదివారం రాకపోకలను నిలిపివేసి మరమ్మతులు చేశారు. అయితే, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రోడ్డు మూసివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులుపడ్డారు. గత నెలలో జరిగిన మరమ్మతు పనులకు పోలీసు శాఖ ముందస్తు సమాచారంతో రెండ్రోజులు బస్టాండ్ రోడ్డులో రాకపోకలను నిలిపివేశారు. ఇప్పుడు ఎలాంటి సమాచారం లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలను నిలిపివేయడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శాశ్వత రోడ్డుకు పరిష్కారం చూపకుండా మరమ్మతు పేరిట ప్రభుత్వం ప్రజల సొమ్మును వృథా చేస్తున్నదని మండిపడుతున్నారు.


హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీ

అధ్యక్ష,కార్యదర్శులుగా అజీజ్‌ఖాన్, సారంగపాణి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 4 : హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఒలింపిక్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్ ఎన్నికయ్యారు. ఆదివారం కేయూ మొదటిగేటు ఎదుట గల ఫంక్షన్‌హాల్‌లో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి, ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడిగా అజీజ్‌ఖాన్, కార్యదర్శిగా ఆకుల సారంగపాణి, కోశాధికారిగా సీహెచ్ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కొత్త కృష్ణారెడ్డి, ఎస్ కుమారస్వామి, టీ సంతప్‌రావు, పీ రమేశ్, ఏ ప్రభాకర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా మహ్మద్ అక్రమ్‌ఖాన్, పీ రాజమౌళి, జీ రమేశ్‌గౌడ్, మహ్మద్ సద్దామ్ హుస్సేన్, బీప్రభాకర్ ఎన్నికయ్యారు. సమావేశంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ పరిశీలకులు కర్తయ్య, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బైరబోయిన కైలాశ్‌యాదవ్, డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్ నాయక్ పాల్గొన్నారు.

'కేంద్రంతోనే జిల్లాకు తీవ్ర అన్యాయం'

సమావేశంలో మాట్లాడుతున్న ఓరుగంటి సాంబయ్య

కాజీపేట, ఆగస్టు 4 : రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఓరుగంటి సాంబయ్య అన్నారు. కాజీపేటలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సంటి రవి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ కేంద్రం గతంలో కాజీపేటలో వ్యాగన్ పరిశ్రమకు శంకుస్థాపన చేసి, చేతులు దులుపుకుందని, బయ్యారం ఉక్కు కర్మాగారం గాలికి వదిలిందని, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు నేటికి పూర్తి కాలేదన్నారు. గత బడ్జెట్‌లో అన్ని అర్హతలు ఉన్న కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. కాజీపేట పీఎఫ్ కార్యాలయ సమీపంలోని కనుకదుర్గ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నుంచి మూడు రోజుల పాటు పార్టీ రాజకీయ తరగతులను నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు ఎండీ అలీ, తొట్టె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నేడు బల్దియా గ్రీవెన్స్ రద్దు

వరంగల్, ఆగస్టు 4 : గ్రేటర్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు కమిషనర్ అశ్వినీ తానాజీ వాకేడే ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛదన- పచ్చదనం కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున గ్రీవెన్స్‌ను నిర్వహించడం లేదని పేర్కొన్నారు. విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఆదాయం ఉన్నా.. అభివృద్ధి సున్న

ఎండలో మగ్గుతూ.. వానలో తడుస్తూ..

- ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల అవస్థలు
- నిలువ నీడ లేదు.. తాగునీరు రాదు
- నిరుపయోగంగా మరుగుదొడ్లు
- మౌలిక వసతులపై ఇచ్చిన హామీని బండి నెరవేర్చేనా?

ప్లాట్ ఫాం నంబర్-2లో ఎండలోనే వేచి ఉన్న ప్రయాణికులు

నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు

కమలాపూర్, ఆగస్టు 4 : కాజీపేట-బలార్షా రైలు మార్గంలో ఉప్పల్ రైల్వేస్టేషన్ అభివృద్ధికి నోచుకోవడం లేదు. స్టేషన్ ద్వారా నెలకు రూ.3కోట్లకుపైగా ఆదాయం ఉన్నా.. అభివృద్ధికి మాత్రం రైల్వే అధికారులు పట్టించుకోవడం లేదు. ఎన్నో ఏండ్లుగా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రైలు ప్రయాణం చేస్తున్నారు. ప్రయాణికులకు తాగునీటి కోసం ప్లాట్ నంబర్-2పై నల్లాలు ఏర్పాటు చేసినా కనెక్షన్ ఇవ్వలేదు. ప్లాట్ ఫాం-1పై మరుగుదొడ్లు ఉన్నా నిరూపయోగంగా మారాయి. తాగునీటి కోసం నిర్మించిన నల్లాలు ధ్వంసమయ్యాయి. కాజీపేట-బలార్షా రైలు మార్గంలో ఆదాయం ఉన్న రైల్వే స్టేషన్లలో ఉప్పల్ రైల్వే స్టేషన్ ప్రధానమైంది. ఇటీవల సిర్పూర్‌కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ రైలు స్టేషన్‌లో గంటపాటు నిలపడంతో తాగునీటికోసం ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ప్రయాణికుల సౌకర్యం కోసం ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నాలుగు జిల్లాల ప్రజల ప్రయాణం

కరీంనగర్, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు జిల్లాల ప్రజలు ఉప్పల్ రైల్వే స్టేషన్ నుంచి నిత్యం వేల సంఖ్యలో ప్రయాణం చేస్తుంటారు. సింగరేణి ప్రాంతాలైన రామగుండం, మంచిర్యాల, రవీంద్రఖని, బెల్లంపల్లి, సిర్పూర్‌కాగజ్‌నగర్, బలార్షా, నాగపూర్, హైదరాబాద్, కాజీపేట, జనగామ, భువనగిరి పట్టణాలకు రైలు ప్రయాణం చేస్తారు. రైల్వే స్టేషన్‌లో ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్, కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్, భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్, రామగిరి ప్యాసింజర్, సింగరేణి ప్యాసింజర్ రైళ్లకు మాత్రమే హాల్టింగ్ ఇచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యం స్టేషన్‌లో ప్రయాణికులు వేచిఉంటారు. కానీ, రైల్వేస్టేషన్‌లో మౌలిక వసతులు లేకపోవడంతో బయట హోటళ్లలో తాగునీరు కొనుగోలు చేయాల్సి వస్తోంది. భూపాలపల్లి జిల్లా నుంచి ఉప్పల్ రైల్వేస్టేషన్‌కు నిత్యం వందలాది లారీల్లో బొగ్గు దిగుమతి చేస్తున్నారు. ఉప్పల్ రైల్వేస్టేషన్‌లో బొగ్గు ఎగుమతి, ప్రయాణికుల రాకపోకలతో నెలకు రూ.3కోట్లకుపైగా రైల్వేకు ఆదాయం వస్తున్నది.

'బండి' హామీ నెరవేరేదెన్నడో..?

రైల్వేస్టేషన్‌లో మౌలిక వసతులు కల్పిస్తానని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ హామీ ఇచ్చి ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాగా, తన నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ రైల్వేస్టేషన్‌లో మౌలిక వసతులు వెంటనే కల్పిస్తానని ఆర్వోబీ నిర్మాణ పనులు పరిశీలించేందుకు వచ్చిన బండి సంజయ్ హామీ ఇచ్చి పది నెలలు గడుస్తోంది. అయినప్పటికీ రైల్వే స్టేషన్ సమస్యలు పరిష్కారం కాలేదు. మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో కరీంనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్ చేయాలని 2022లోనే స్థానిక బీజేపీ నాయకులు బండి సంజయ్‌కి వినతిపత్రం ఇచ్చారు. దీంతో ఆయన సమస్యలను పరిష్కరిస్తారా? లేదా? అనేది చర్చాంశనీయంగా మారింది.

ధ్వంసమైన తాగునీరు నల్లాలు

సమస్యలకు నిలయంగా మారింది

ఉప్పల్ రైల్వేస్టేషన్ సమస్యలకు నిలయంగా మారింది. స్టేషన్‌లో మరుగుదొడ్లు నిరూపయోగంగా ఉన్నాయి. తాగునీటి సౌకర్యం లేదు. చెత్తాచెదారంతో పరిసరాలు అధ్వానంగా మారాయి. మరుగుదొడ్లు లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. రైల్వేస్టేషన్ ఆవరణలో ముళ్లపొదలు ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ప్రయాణికులు వేచి ఉండేందుకు ఎలాంటి గదులు లేకపోవడంతో చెట్ల కిందనే సేద తీరుతున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే రైల్వేస్టేషన్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి.

- ఎర్రబెల్లి దేవేందర్‌రావు, మాజీ సర్పంచ్ ఉప్పల్

మహంకాళీ అమ్మవారికి మారు బోనం

శాయంపేట, ఆగస్టు 4 : మండలంలోని గట్లకానిపర్తిలో మహంకాళీ అమ్మవారి మారు బోనం పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏటా ఆషాఢమాసంలో గ్రామంలో బోనాల జాతర నిర్వహిస్తారు. చివరి ఆదివారం అమ్మవారికి కుమ్మరి పూజారుల ఆధ్వర్యంలో తిరుగు బోనం సమర్పిస్తారు. ఈ సందర్భంగా సముద్రాల మొగిలి ఇంటి నుంచి మారు బోనం తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి, పూజలు చేశారు. కార్యక్రమంలో శివాలయం ప్రధాన పూజారి గూడా వాసుదేమూర్తి, ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మకంటి సాంబయ్య, సభ్యులు వైనాల సంతోష్, అనంతుల యాదగిరి, కుమ్మర పూజారులు సముద్రాల లింగమూర్తి, సముద్రాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కార్మికుల పిల్లలకు పోటీలు

కాజీపేట, ఆగస్టు 4 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక, ప్రతిభా పోటీలను రైల్వే కార్మికుల పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని రైల్వే పాలిక్లీనిక్ డీఎంవో డాక్టర్ హరిబాబు సూచించారు. ఈ మేరకు ఆదివారం వెల్ బేబీ షో, వస్త్రాలంకరణ, చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం తదితర పోటీలను ఆయన ప్రారంభించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన పిల్లలకు స్వాతంత్ర్య దినోత్సవంలో బహుమతులు అందజేస్తారని తెలిపారు. కార్యక్రమంలో జనరల్ ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ దేవుల పల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వర్‌రావు, కల్చలర్ విభాగాల నిర్వాహకుడు ధరావత్ రఘు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌కు చర్లపల్లి విద్యార్థి ఎంపిక

అయాన్ కుమార్

పరకాల, ఆగస్టు 4 : నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం అచ్చ సుదర్శన్ తెలిపారు. పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న గూడూరు అయాన్‌కుమార్ గత నెలలో జరిగిన మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ఈవెంట్స్‌లో ప్రతిభ చూపి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ మేరకు అయాన్‌కుమార్‌ను హెచ్ఎంతో పాటు ఎంఈవో రమాదేవి, నోడల్ ఆఫీసర్ హనుమంతరావు, కాంప్లెక్స్ హెచ్ఎం వేణుగోపాల స్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కందికట్ల రమ అభినందించారు.

కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

ఒకటో డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన

హసన్‌పర్తి, ఆగస్టు 4 : గ్రేటర్ ఒకటో డివిజన్‌లో శ్మశానవాటిక, రోడ్డు, డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. డివిజన్ పరిధిలోని మంత్రపురికాలనీ, కాకతీయకాలనీలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి కాలనీలోని పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికాలకు ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ 66వ డివిజన్ అధ్యక్షుడు కిరణ్, జిల్లా నాయకులు గడ్డం శివరాంప్రసాద్, అనిల్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

డబుల్ రోడ్డులో కొత్త విద్యుత్ స్తంభాలు

డబుల్ రోడ్డు పక్కన పెద్ద స్తంభాలను అమర్చుతున్న సిబ్బంది

శాయంపేట, ఆగస్టు 4 : మండల కేంద్రంలో డబుల్ రోడ్డు పక్కన కొత్త విద్యుత్ స్తంభాలను ఆదివారం ఏర్పాటు చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా మాందారిపేట నుంచి శాయంపేట మీదుగా ప్రగతిసింగారం వరకు డబుల్ రోడ్డును ఏడాదిన్నర క్రితం నిర్మించారు. అయితే, రోడ్డు వెడల్పుతో గతంలో ఉన్న చిన్న విద్యుత్ స్తంభాలు దగ్గరై వైర్లు కిందకు వచ్చాయి. దీంతో భారీ వాహనాలు వెళితే ఇబ్బందులు కలిగేవి. ఈ క్రమంలో విద్యుత్ ఏఈ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మలుపుల వద్ద తొమ్మిది మీటర్ల పెద్ద స్తంభాలను ఏర్పాటు చేశారు. ఆదివారం పూర్తి స్థాయిలో హైస్కూల్ ఎదట కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను అందించారు. దీంతో ఇక భారీ వాహనాలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తదని ఏఈ తెలిపారు. కార్యక్రమంలో లైన్‌మన్ సంతోష్, విష్ణు, అరుణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శాయంపేట, ఆగస్టు 4 : మండలంలోని నేరేడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1989-90 లో పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులంతా స్నేహితుల దినోత్సవం సందర్భంగా కలుసుకున్నారు. 34 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులంతా ఒకరికొకరు తమ అనుభవాలు, తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు రఘు, భాస్కర్, శ్రీనివాస్, సుబాన్, భీమారావు, జంపయ్య, రాజు, రవీందర్, రమేశ్, రమేశ్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబురాలు

సంబురాలు జరుపుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎల్కతుర్తి, ఆగస్టు 4 : ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పునివ్వడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశమయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహంతో పాటు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం జాతీయ నాయకులు రుద్రాపు రాంచంద్రం, రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు మారెపల్లి శ్రీనివాస్, నాయకులు సాతూరి వెంకన్న, అంబాల రవీందర్, మేకల రవీందర్, అల్లకొండ రాజు, బొంకూరి రవీందర్, అంబాల సంపత్, బొంకూరి ఐలయ్య, బొల్లారపు అరుణ, అంబాల వీరమ్మ, విజయ, ప్రమీల, కమల, లోకిని స్వరూప పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

హసన్‌పర్తి, ఆగస్టు 4 : స్నేహితుల దినోత్సవం రోజు కొందరు మిత్రులు నిజమైన స్నేహాన్ని చాటుకున్నారు. గ్రేటర్ 65వ డివిజన్ పరిధి దేవన్నపేటకు చెందిన ఆటకాల రమేశ్ కొద్ది రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందాడు. దీంతో ఇదే గ్రామానికి చెందిన తన స్నేహితులు పొలెపెల్లి రాజు మైకెల్, పంజాల సుదర్శన్, ముంజ వీర్రాజు, చల్లూరి సతీశ్ కలిసి తోటి స్నేహితుడి కుటుంబానికి ఆదివారం రూ.35వేలు ఆర్థికసాయం అందించారు. ఆర్థిక సాయం అందించిన స్నేహితులను గ్రామస్తులు అభినందించారు.

నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్

ప్రయాణికులు లేక వెలవెలబోతున్న బస్టాండ్

శాయంపేట, ఆగస్టు 4 : శాయంపేటలోని ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారింది. 2018లో రూ.లక్షలు ఖర్చు చేసి మండల పరిషత్ పక్కనే గ్రామ పంచాయతీ స్థలంలో బస్టాండ్‌ను నిర్మించారు. అయితే బస్టాండ్ వద్ద బస్సులు ఆగకపోవడం, సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు ఇక్కడ ఉండడం లేదని స్థానికులు చెబుతున్నారు. పరకాల డిపో నుంచి శాయంపేట మీదుగా నర్సంపేటకు బస్సులు వెళ్తుంటాయి. కానీ, బస్సులు బస్టాండ్‌లో ఆగకపోవడంతో అది నిరుపయోగంగా మారింది. అంతేకాకుండా బస్టాండ్ వెనుకాల టాయిలెట్స్ నిర్మించారు. కానీ, ఇప్పటికి తలుపులు బిగించలేదు. నీటి సౌకర్యం కల్పించకపోవడంతో అవి కూడా వృథాగా ఉంటున్నాయి. బస్టాండ్‌లో రెండు వైపులా షాపుల కోసం గదులను కూడా నిర్మించారు. వాటిని లీజుకు ఇవ్వకపోవడంతో అవికూడా మూతబడే ఉంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా బస్టాండ్‌ను ఉపయోగంలోకి తీసుకువచ్చి, ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

రోడ్డు మీదనే ఆగిన బస్సు

అంతర్జాతీయ సదస్సుకు ఉప్పల్‌వాసి

కమలాపూర్, ఆగస్టు 4 : ఉప్పల్ గ్రామానికి చెందిన ఎర్రబెల్లి శ్రీధర్‌రావు అంతర్జాతీయ సదస్సుకు ఎంపికయ్యారు. ఎస్‌బీఐ లైఫ్ ఇన్సురెన్స్ హుజూరాబాద్ యూనిట్‌లో అత్యధికంగా బిజినెస్ చేయడంతో ఆయనను అంతర్జాతీయ సదస్సుకు ఎంపిక చేసినట్లు డివిజనల్ సేల్స్ మేనేజర్ సుధాకర్, ఎస్‌టీఎం రమణాచారి తెలిపారు. మంగళవారం మలేషియాలో జరిగే సదస్సులో శ్రీధర్‌రావు పాల్గొననున్నారు. ఆయనను గ్రామస్తులు అభినందించారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టాలి

దామెర, ఆగస్టు 4 : గ్రామాల్లో అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని మాజీ ఎంపీపీ కాగితాల శంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలో అంతర్గత రోడ్ల దుస్థితిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలలు గడస్తున్నా ఇప్పటి వరకు గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులను చేయడం లేదని ఆరోపించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షం పడితే ప్రజలు రోడ్లపై నడవలేని దుస్థితి ఉన్నదన్నారు. అలాగే, గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులను చెల్లించాలని ఆయన కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు హింగె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పంట రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

ఆత్మకూరు, ఆగస్టు 4 : రుణమాఫీ పొందిన రైతులు మళ్లీ పంట రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, సీఈవో పోరెడ్డి ఓం ప్రకాశ్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పంట రుణం కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, 1బీ పహాణీ జిరాక్స్, పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, ఈసీ కాపీలతో పీఏసీఎస్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

'ఎన్నికల్లో సంఘ్ గెలుపు ఖాయం'

కాజీపేట, ఆగస్టు 4 : రైల్వేలో త్వరలో జరుగనున్న వన్ యూనియన్ వన్ ఇండస్ట్రీ ఎన్నికల్లో రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ గెలుపు ఖాయమని సంఘ్ ఏజీఎస్ భరణి భాను ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. కాజీపేటలోని సంఘ్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం అన్ని బ్రాంచీల ఆఫీస్ బేరర్ల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ రైల్వేలో 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేసేందుకు, పాత పెన్షన్ విధానం కోసం, ఖాళీల భర్తీ కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘ్ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొత్త మురళీకృష్ణ, సెక్రటరీ ప్రభురాజు, వెంకట నారాయణ, చింత మురళి, మస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

భూవివాదంలో పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా

నయీంనగర్, ఆగస్టు 4 : భూవివాదంలో కేయూ పోలీసు స్టేషన్ ఎదుట కొందరు వ్యక్తులు ఆదివారం ధర్నా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. స్టేషన్ పరిధిలోని రెడ్డిపురంలో 11ఎకరాల భూమిలో చాలా మందికి ఒక్కొక్కరికి 400గజాల చొప్పున రిజిస్ట్రేషన్ జరిగింది. అయితే మరో వర్గానికి కూడా అదే భూమిపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నట్లు తెలిసింది. వీరి గొడవ కోర్టుకు వెళ్లగా ఇందులో ఒక వర్గం వారు కోర్టు నుంచి ఇంజక్షన్ ఆర్డర్ కాపీ తెచ్చుకుని భూమిలో పనులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో మరో వర్గం వారు వారితో వాగ్వాదానికి దిగారు. అలాగే, తమకు న్యాయం చేయాలని పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. ఈ విషయంపై కేయూ సీఐ సంజయ్‌ను వివరణ కోరగా ఈ వివాదం కోర్టులో ఉందని, కోర్టు తీర్పునకు లోబడి పనిచేస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

హసన్‌పర్తి, ఆగస్టు 4 : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన వంగపహాడ్ శివారులో జరిగింది. సీఐ సురేశ్ కథనం ప్రకారం.. వం